# Activities of

# THE DEPARTMENT OF HINDI

Submitted to the IQAC

## TARA Government College Sangareddy (A)

- Department of Hindi has conducted Elocution competitions in the first week of September on **"Hindi and its role in nation building"**.
- **Essay writing competition** was conducted in July 2018 on **'Hindi and national integration'.**
- Hindi Diwas was conducted on 14 September 2018. The Programme was presided over by Principal of the college and Chief Guest Dr Chandra Mukherji. Dr Chandra Mukherji spoke on the importance of Hindi and its relevance in the present and future era of the world.
- The Syllabi, Question paper pattern and other academic records were approved in the BoS and ensuing Academic council that was conducted on 15-2-19. Records were updated.






**అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: హిందీ భాషలో ప్రావీణ్యం సాధించటం ద్వారా అవకాశాలు ఉంటాయని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ అన్నారు. సోమవారం కళాశాలలో హిందీ భాషాదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పీజీలో హిందీ భాషను ఎంచుకోవటం ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా హిందీ మాట్లాడే వారు ఉంటారన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హిందీ విభాగం ఇన్‌ఛార్జి విశ్వేశ్వరశర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హిందీభాషతో ఉద్యోగ అవకాశాలు

**సంగారెడ్డి చౌరస్తా:** హిందీ బాషా దినోత్సవాన్ని సోమవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ భాషకు దేశంలో మంచి ఆదరణ ఉన్నదన్నారు. హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం హిందీ దివస్‌ను పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులను అందజేశారు. సంగీతంలో ప్రావీణ్యం ఉన్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ గానామృతంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హిందీ విభాగం ఇన్‌చార్జి ఉదయ్, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.










